

ఎన్నికల సామగ్రితో స్ట్రాంగ్ రూమ్‌కు తరలివెళ్తున్న సిబ్బంది



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

# పోలింగ్ ప్రశాంతం

- జిల్లాలో ఓటెత్తిన ప్రజలు
- జిల్లాలో 83.70శాతం పోలింగ్ నమోదు
- డోర్నకల్‌లో 86.71 శాతం, మహబూబాబాద్‌లో 81.09 శాతం..
- ఉదయం 7 నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు
- సాయంత్రం ఐదు గంటలలోపు వచ్చిన వారికి అవకాశం
- రాత్రి దాకా కొనసాగిన పోలింగ్ ప్రక్రియ
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు
- రెండు నియోజకవర్గాల పరిధిలో 539 కేంద్రాలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని పోలింగ్ బూత్‌లో బారులు తీరిన ఓటర్లు

మహబూబాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ) : జిల్లా వ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకపోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ అక్కడక్కడా రాత్రి వరకు కొనసాగింది. సాయంత్రం ఐదు గంటలలోపు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో నిలబడ్డారు. సాయంత్రం వరకు 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల్లో మహిళలు అధికంగా ఉన్నారు. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 539 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 3,695 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వర్తించారు. 2వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల మండలాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ప్రక్రియ ముగిసింది. జిల్లాలో కురవి మండలంలో పెద్దతండాలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ పట్టణంలో కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ సాధారణ పౌరుల్లా క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి దంపతులు, బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి రెడ్యానాయక్ చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో ఓటేశారు.

2023 సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ సంగ్రామ్ సింగ్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 2వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొన్నారు. కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల ఏజెన్సీ మండలాల్లో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా ఎస్పీ సంగ్రామ్ సింగ్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కాగా, జిల్లాలో ఏ పోలింగ్ కేంద్రంలో చూసినా మహిళా ఓటర్లు బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్లో నిలుచుండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో మొత్తం 539 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. ఏ పోలింగ్ కేంద్రం చూసినా ఓటర్లతో నిండిపోయింది. గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, మహబూబాబాద్, కురవి, సీరోలు, మరిపెడ, డోర్నకల్, నర్సింహులపేట, దంతాలపల్లి, చిన్నగూడూరు తదితర మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మహిళలు భారీగా క్యూలో నిలబడ్డారు. మహబూబాబాద్ పట్టణంలో ఉదయం పూట ఓటర్లు తక్కువగా కనిపించినప్పటికీ మధ్యాహ్నం తర్వాత పుంజుకున్నది. మొత్తం మీద జిల్లాలో ఎన్నికలు సజావుగా ముగియడంతో అటు అధికారులు, ఇటు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## 83.70 శాతం నమోదు..

జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ రెండు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 83.70శాతం పోలింగ్ నమోదైంది. డోర్నకల్ నియోజకవర్గంలో 86.71శాతం, మహబూబాబాద్ నియోజకవర్గంలో 81.09శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల వరకు డోర్నకల్–10.65 శాతం, మహబూబాబాద్–11.16శాతం మొత్తం 10.92 శాతం, ఉదయం 11గంటల వరకు మహబూబాబాద్–26.91శాతం, డోర్నకల్ –29.37, మొత్తం 28.05 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటలోపు మహబూబాబాద్–44.81, డోర్నకల్–49.29, మొత్తం 46.89 శాతం, మధ్యాహ్నం 3గంటల వరకు మహబూబాబాద్ 62.78శాతం, డోర్నకల్–67.67శాతం, మొత్తం 65.05 శాతం, సాయంత్రం 4గంటల వరకు మహబూబాబాద్ 75.93, డోర్నకల్ 79.32, మొత్తం 77.50 శాతంగా నమోదైంది.



నెల్లికుదురు మండలం మునిగలవీడులో బారులు తీరిన ఓటర్లు



కురవి మండలంలోని పోలింగ్ కేంద్రంలో ఓటరు స్లిప్పులను చూపుతున్న జనం



జిల్లాకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565